GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట
మంగళవారం , జులై 08, 2025 పేజీలు 3



## ప్లాంటేషన్ వద్ద ఉద్రిక్తత

-పోడు సాగును అడ్డుకున్న ఫారెస్టు అధికారులు
-సందర్శించిన డీఎఫ్‌వో

మిగతా 3లో

# కూలిన రక్షణ గోడ

### గోదావరి కరకట్టకు పొంచి ఉన్న ముంపు





**ఆందోళనలో భద్రాద్రి ప్రజలు**

**టీ మీడియా, జులై 7,%-%భద్రాచలం :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం పట్టణాన్ని గోదావరి వరదల నుంచి రక్షించేందుకు ఏర్పాటు చేసిన కరకట్ట పలుచోట్ల దెబ్బతిని బలహీనంగా మారింది. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు గోదావరి కరకట్ట రక్షణ గోడ 50 మీటర్ల మేర కూలిపోయింది. బ్రిడ్జి సెంటర్ నుంచి కరకట్ట మీదుగా కొత్త కాలనీకి పై భాగంలో ఈ గోడ కూలింది. గోదావరి కరకట్టను నిర్మించి చాలా కాలం కావడంతో పలుచోట్ల బలహీనంగా మారింది. మూడేళ్ల క్రితం 72.5 అడుగుల మేర వచ్చిన గోదావరి వరదల సమయంలో పలుచోట్ల గోదావరి కట్ట దెబ్బతింది. దీంతో కరకట్టకు అక్కడక్కడా గుంతలు ఏర్పడ్డాయి. గత మూడేళ్ల కాలంలో అధికారులు కరకట్టకు తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టకపోవడంతో మరింత బలహీనంగా మారింది.

**మరమ్మతులు చేయండి**

బ్రిడ్జి సెంటర్ నుంచి ఎటపాక వెళ్లే కరకట్ట మూడు కిలోమీటర్ల మేర నిర్మించారు. అయితే కరకట్ట ఎత్తు 80 అడుగులు ఉండగా, కట్టపైన అప్పుడు 3 అడుగుల మేర రక్షణ గోడను నిర్మించారు. ఈ రక్షణ కూడా నాసిరకంగా ఉండటంతో రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు కూలిపోయింది. కరకట్టకు రక్షణగా ఉన్న రాళ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడడంతో అధికారులు ఇసుక బస్తాలను వేశారు. ప్రతి ఏడాది భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి కాపాడే గోదావరి కరకట్టకు మరమ్మతులు చేయడం ద్వారానే ప్రజలందరూ సురక్షితంగా ఉంటారని స్థానికులు చెబుతున్నారు.

**కూలిన గోదావరి కరకట్ట గోడ**

మళ్లీ వరదలొస్తే : గోదావరి కరకట్టకు వెంటనే మరమ్మతులు చేయించి, బలోపేతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. 70 అడుగుల మేర గోదావరి వరద వచ్చినప్పటికీ భద్రాచలం పట్టణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా గోదావరి కరకట్టకు మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మిగతా 3లో



## సీతారామ ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**టీ మీడియా , జులై 7, అశ్వాపురం:**
.సీతారామ ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం ఆయన బిజీ కొత్తూరు సమీపంలోని సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ ను సందర్శించారు. అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాలకు సాగునీరు అందించే మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం చేయాలని అశ్వాపురం మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి మంత్రి తుమ్మలను కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి నాలుగు మాసాలలో పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. సందర్భంగా సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ సాగునీటి విస్తీర్ణాన్ని ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, తహసిల్దార్ మణిధర్, ఎంపీడీవో ముత్యాలరావు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తొలి అడుగు విజయవంతం

-తల్లికి వందనం, సూపర్ సిక్స్ పట్ల హర్షం



**టీ.మీడియా,జూలై7,చింతూరు:**
ఏ.పి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం కోసం మంత్రులు, యం యల్ ఏ లు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోకి వెళ్లి ఏడాది పాలనలో ఏ పి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,సూపర్ సిక్స్ పథకాలు, తల్లికి వందనం వంటి కార్యక్రమాల గురించి ప్రతి ఇంటికి కి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. అది పార్టీ అధినేత ఆదేశం. దాంతో అన్ని గ్రామాల్లో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ఇంటి ఇంటికి టీ డి పి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రంపచోడవరం యం యల్ ఏ మీరియాల శిరీష దేవి, విజయ్ భాస్కర్ అదేశాల మేరకు సోమవారం ఛత్తిస్ ఘడ్ సరిహద్దు లను ఆనుకోని ఉన్న చింతూరు మండలంలోని ఏడుగురాళ్లపల్లి, పేగ పంచాయతీ ల పరిధిలోని మారుమూల గ్రామలైన పావురు లంక, డి జగ్గారం, పేగ అల్లిగూడెం,మల్లంపేట,గ్రామాల్లోని బూత్ 31,32,33,34,35 ల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యం.డి జహంగీర్ నేతృత్వంలో ఇంటి ఇంటికి టీడిపి కార్యక్రమం నిర్వహించారు. ఏ ఇంటికి వెళ్లిన తల్లికి వందం డబ్బులు వచ్చాయని, టీడిపి పాలన బావుందని, చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అందించటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంకు భిన్నంగా పింఛన్ రూ. 4000 అందింది అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రములో టీడిపి నాయకులు సొసైటీ అధ్యక్షులు చిట్టీ బాబు,

మిగతా 3లో

## మావోయిస్టులకు సహకరించొద్దు

### - అడిషనల్ ఎస్పీ నరేందర్



**టి మీడియా, జులై 7, పినపాక ప్రతినిధి:**
అభివృద్ధికి ఆటంకంగా మారుతున్న మావోయిస్టులకు సహకరించొద్దని అడిషనల్ ఎస్పీ ( ఆపరేషన్ ) నరేందర్
గొత్తి కోయలకు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగళ్ల గొత్తి కోయ గ్రామాన్ని సోమవారం ఆయన మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డితో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే చిన్న పిల్లలకు పలకలు,పుస్తకాలతో పాటు, మహిళలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను అం ద జే శా ర ు . ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు.గ్రామంలోని పొలం పనులకు వెళ్లే మహిళలకు వర్షాకాలం ఇబ్బంది కలగకుండా ప్లాస్టిక్ రైన్ కోట్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారసీఐవెంకటేశ్వర్లు,కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు,పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

